క్లుప్తంగా

నేడు మండల సర్వసభ్య సమావేశం

బోధన్‌రూరల్: పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ బుద్దె సావిత్రి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం మంగళవారం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో వెంకటేశ్ జాదవ్ సోమవారం తెలిపారు. ఉదయం 11 గంటలకు నిర్వహించే సమావేశానికి ప్రజాప్రతినిధులు, అధికారులు సకాలంలో హాజరు కావాలని కోరారు.

గ్రామాల్లో కుస్తీ పోటీలు



హున్సాలో పోటీ పడుతున్న మల్లయోధులు

బోధన్/ నందిపేట్/ రుద్రూర్: జిల్లాలోని పలు గ్రామాల్లో హోలీ సందర్భంగా గ్రామ కమిటీ ఆధ్వర్యంలో కుస్తీ పోటీలను సోమవారం నిర్వహించారు. సాలూర మండలం హున్సాలో, నందిపేట మండలంలోని కంఠంలో కుస్తీ పోటీలు రసవత్తరంగా జరిగాయి. జిల్లా నుంచే కాకుండా మహారాష్ట్ర నుంచి మల్లయోధులు కుస్తీ పోటీలకు అధిక సంఖ్యలో తరలివచ్చారు. కుస్తీ పోటీలను తిలకించేందుకు చుట్టుపక్కల గ్రామస్తులు వచ్చారు. గ్రామ పెద్దలు విజేతలకు నగదు బహుమతి అందజేశారు. ప్రతి ఏడాది హోలీ రోజున కుస్తీ పో టీలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంద ని గ్రామస్తులు తెలిపారు. రుద్రూర్ మండలంలోని బొప్పాపూర్‌లో హోలీ సందర్భంగా గ్రా మ కమిటీ ఆధ్వర్యంలో కుస్తీ పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందజేశారు.




బొప్పాపూర్‌లో..

మెడికల్ బిల్లులు మంజూరు చేయండి



నిజామాబాద్‌నాగారం: పెండింగ్‌లో ఉన్న పెన్షనర్ల మెడికల్ బిల్లులను మార్చి 31లోపు విడుదల చేయాలని తెలంగాణ ఆల్ పెన్షనర్స్–రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు రామ్మోహన్ రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నాందేవ్‌వాడలోని అసోసియేషన్ భవన్‌లో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ప్రైవేటు, కార్పొరేట్ ఆస్పత్రులలో నగదు రహిత వైద్యం అనుమతించని కారణంగా పెన్షనర్లు లక్షలాది రూపాయలు ఖర్చుపెట్టి వైద్యం చేయించుకున్నారన్నారు. వెంటనే ప్రభుత్వం స్పందించి అన్ని రకాల బిల్లులను మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. సంఘ ప్రతినిధులు హనుమాండ్లు, ప్రసాద్‌రావు, సుదర్శన్‌రావు, ఈవీఎల్ నారాయణ, భోజరావు, ప్రసాద్ పాల్గొన్నారు.

సినిమాలు తెలుగు/హిందీ/ఇంగ్లిష్



పీవీఆర్ మల్టీప్లెక్స్(ఆర్మూర్)

స్క్రీన్-1 –	ఓం భీం బుష్ (తెలుగు) – 4.05 లైన్‌మెన్ (తెలుగు) – 7.15 గామి (తెలుగు) – 10.00
స్క్రీన్-2 –	ప్రేమలు (తెలుగు) – 12.00, 3.15, 6.30, 9.45
స్క్రీన్-3 –	ఓం భీం బుష్ (తెలుగు) – 11.00, 2.10, 6.05, 9.15
స్క్రీన్-4 –	రజాకార్ (తెలుగు) – 12.15, 3.30, 6.45, 10.00

ఘనంగా హోలీ వేడుకలు

ఆర్మూర్, బాల్కొండ, బోధన్ నియోజకవర్గాల్లోని గ్రామ ప్రజలు హోలీ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు ప్రతి ఒక్కరూ రంగుల్లో మునిగి తేలారు. చిన్నా, పెద్దా అనే తేడా లేకుండా రంగులు చల్లుకున్నారు. డీజే మోత మధ్య యువత డ్యాన్స్‌లతో హోరెత్తించారు. ఆర్మూర్ పట్టణ కేంద్రంలో మున్సిపల్ చైర్‌పర్సన్ వన్నెల్‌దేవి లావణ్య కుటుంబ సభ్యులతో కలిసి హోలీ ఆడారు. ప్రజలు ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ హోలీ శుభాకాంక్షలు తెలుపుకొన్నారు.

– సాక్షి, నెట్‌వర్క్



హోలీ సంబురాల్లో ఆర్మూర్ మున్సిపల్ చైర్‌పర్సన్ లావణ్య



శక్కర్‌నగర్‌లో..



ఎడపల్లి మండలంలోని రాణాకలాన్‌లో..



ఎడపల్లిలో..



కోటగిరిలో..



తాడ్‌బిలోలిలో..



చింతకుంటలో..



పోతంగల్‌లో..



బోధన్‌లో హోలీ ఆడుతున్న యువకులు



మోస్రా మండలం తిమ్మాపూర్‌లో..



దూదిగాంలో..



రుద్రూర్‌లో..



కమ్మర్‌పల్లిలో రంగులు చల్లుకుంటున్న యువకులు



పెర్కిట్‌లో..



నవీపేటలో హోలీ ఆడుతున్న యువకులు



ఆర్మూర్‌లో..



ఆర్మూర్‌లో చిన్నారుల సందడి

రాజకీయ లబ్ధి కోసమే ఆరోపణలు

కమ్మర్‌పల్లి: రాజకీయ లబ్ధి కోసమే తనపై అవినీతి ఆరోపణలు చేస్తున్నారని కోనసముందర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ సామ బాపురెడ్డి అన్నారు. సోమవారం ఆయన సొసైటీలో విలేకరులతో మాట్లాడుతూ.. టీపీసీసీ అధికార ప్రతినిధి వేణుగోపాల్ యాదవ్ తనపై చేసిన ఆరోపణలను తీవ్రంగా ఖండించారు. అధికారి తప్పు చేస్తే తనపై బురద జల్లడం తగదన్నారు. తాను అవినీతికి పాల్పడినట్లు నిరూపిస్తే ముక్కు నేలకు రాస్తానని, నిరూపించకపోతే కాంగ్రెస్ నాయకులు ముక్కు నేలకు రాస్తారా అని సవాల్ విసిరారు. కాంగ్రెస్ నాయకులు బాగోతాలు రైతులకు తెలియనివి కావని ఎద్దేవా చేశారు. సొసైటీ కార్యదర్శి అవినీతిపై విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని తీర్మానం చేసి డీసీవోకు పంపామన్నారు. ఎన్నికల్లో రైతులకిచ్చిన హామీలను నెరవేర్చే దమ్ము లేక బీఆర్‌ఎస్ నాయకులపై ఆరోపణలే పనిగా పెట్టుకున్నారని విమర్శించారు. ప్రస్తుతం సొసైటీ పరిధిలో వరి కుప్పలు సిద్ధంగా ఉన్నాయని చిత్తశుద్ధి ఉంటే కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.



మాట్లాడుతున్న కోనసముందర్ సొసైటీ చైర్మన్

కాంగ్రెస్‌లో పలువురి చేరిక

భీమ్‌గల్: కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలకు పలు రాజకీయ పార్టీల నాయకులు కాంగ్రెస్‌లో చేరుతున్నారని పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి ముత్యాల సునీల్‌రెడ్డి అన్నారు. భీమ్‌గల్ మండలంలోని సికింద్రాపూర్ పెద్దమ్మ కాడి తండా సర్పంచ్ సావిత్రితో పాటు పలువురు బీఆర్‌ఎస్ నుంచి కాంగ్రెస్‌లో సోమవారం చేరారు. వీరికి సునీల్‌రెడ్డి కండువా వేసి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీ మండల అధ్యక్షుడు బొదిరె స్వామి, పట్టణ అధ్యక్షుడు జేజే నర్సయ్య, కుంట రమేశ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వేల్పూర్: వేల్పూర్ మండల కేంద్రానికి చెందిన బీఆర్‌ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సోమవారం కాంగ్రెస్ పార్టీ బాల్కొండ నియోజవర్గ ఇన్‌చార్జి ముత్యాల సునీల్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. వీరికి సునీల్‌రెడ్డి కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రంగు అనిల్‌గౌడ్, పార్టీ మండల అధ్యక్షుడు గడ్డం నర్సారెడ్డి, దామోదర్, జేమ్స్ గంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



సునీల్‌రెడ్డితో సికింద్రాపూర్‌వాసులు



వేల్పూర్ నాయకులకు కండువా వేసి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ముత్యాల సునీల్‌రెడ్డి

ఆలయాల్లో ప్రత్యేక పూజలు

ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని నవనాథ సిద్ధుల గుట్టపై ఉన్న శివాలయంలో భక్తులు సోమవారం ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు స్వామివారి ఉత్సవ విగ్రహాలను ఆలయ పరిసరా ప్రాంతాల్లో పల్లకీ సేవ చేపట్టారు. కార్యక్రమంలో బి సుమన్, పీసీ గంగారెడ్డి, మల్లయ్య, సతీశ్, ప్రశాంత్‌గౌడ్, బొండ్ల ఆనంద్ పాల్గొన్నారు.

రుద్రూర్‌లో..

రుద్రూర్: మండల కేంద్రంలోని రాజరాజేశ్వర స్వామి ఆలయంలో అర్చకుడు రాజేశ్వరప్పా ఆధ్వర్యంలో భక్తులు అన్నపూజ చేశారు. పౌర్ణమి సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకం నిర్వహించినట్లు తెలిపారు. అన్న ప్రసాద వితరణ చేశారు. ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.



ఆర్మూర్‌లో పూజలు చేస్తున్న భక్తులు

ఉద్యమస్ఫూర్తితో పనిచేయాలి

నిజామాబాద్ సిటీ: కవులు, రచయితలు నిరంతరం ఉద్యమస్ఫూర్తితో పని చేయాలని తెలంగాణ రచయితల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు, జిల్లా కవి ఘనపురం దేవేందర్ అన్నారు. హైదరాబాద్ బషీర్‌బాగ్ ప్రెస్ క్లబ్‌లో ఆదివారం నిర్వహించిన తెలంగాణ రచయితల సంఘం జంట నగరాల వార్షిక సాహిత్య సభల్లో ఆయన పాల్గొని, మాట్లాడారు. సమాజంలో చైతన్య రాహిత్యం ముందుతరాలకు మంచిదికాదని ప్రజాచైతన్యానికి సాహితీవేత్తలు సంఘటితంగా కృషి చేయాలన్నారు. సంఘ ప్రతినిధులు తూర్పు మల్లారెడ్డి, పొట్లపల్లి శ్రీనివాస్, కొత్త అనిల్ కుమార్, కందుకూరి శ్రీరాములు పాల్గొన్నారు.

మున్సిపాలిటీ అస్తవ్యస్తం!

- ఆర్మూర్‌లో పేరుకుపోయిన సమస్యలు
- జనవరి నుంచి కుంటుపడిన పాలన
- నూతన చైర్‌పర్సన్ సమస్యలపై దృష్టిసారించేనా..

ఆర్మూర్‌టౌన్: మున్సిపల్ పరిధిలోని కాలనీలు సమస్యల వలయంలో కూరుకుపోయాయి. గత చైర్‌పర్సన్‌పై అవిశ్వాస ప్రక్రియ, నూతన చైర్మన్ ఎంపిక విషయంలో జనవరి నుంచి పాలన గాడి తప్పి సమస్యలు నెలకొన్నాయి. జనవరి 4న మున్సిపల్ చైర్‌పర్సన్ పండిత్ వినీతపై కౌన్సిలర్‌లు అవిశ్వాసం పెట్టారు. నాటి నుంచి పలు రాజకీయ పరిణామల మధ్య ఈనెల 21న నూతన చైర్‌పర్సన్ వన్నెల్‌దేవి లావణ్య ఏకగ్రీవంగా ఎన్నిక జరుగగా 27న పదవీ బాధ్యతలు చేపట్టనున్నారు.

మున్సిపల్ పరిధిలో వీధికో సమస్య తాండవం చేస్తోంది. అటు రోడ్లు, ఇటు డ్రేనేజీలు పట్టణంలో పెద్ద సమస్యగా మారాయి. పట్టణంలోని 36 వార్డుల్లో ఏదో ఒక సమస్యతో ప్రజలు సతమతమవుతున్నారు. దీంతో పాటు వీధి వ్యాపారులు ఫుట్‌పాత్‌లను కబ్జా చేస్తూ వ్యాపారం చేయడంతో పాదచారులకు రోడ్లపై నడవడం కష్టంగా మారింది.

ట్రాఫిక్ సిగ్నల్ సమస్య తీరేనా..

మున్సిపల్ ఆధ్వర్యంలో పట్టణంలోని అంబేడ్కర్ చౌరస్తా, కొత్తబస్టాండ్, దొండి మెడికల్ చౌరస్తా, మామిడిపల్లి చౌరస్తా ఇలా నాలుగు చోట్ల ట్రాఫిక్ సిగ్నల్ ఏర్పాటు చేశారు. ఇవి సరిగా పనిచేయడం లేదు. ఒకరోజు పనిచేస్తే నాలుగు రోజులు సిగ్నల్ పనిచేయడం లేదు. దీంతో ట్రాఫిక్ సమస్యల నెలకొంటోంది.



మున్సిపల్ కార్యాలయం

కుక్కలు, కోతుల బెడద..

పట్టణంలో రోజురోజుకు కుక్కలు, కోతుల బెడద చాలా తీవ్రంగా ఉంది. ప్రతి రోజు సుమారు ఐదు నుంచి 10మందిపై ఇవి దాడి చేస్తూ గాయపరుస్తున్నాయి. దీంతో ప్రజలు ఆస్పత్రుల పాలుఅవుతున్నారు.

రోడ్లు, డ్రెయినేజీలతో..

పట్టణంలో పలు అంతర్గత రోడ్లు అధ్వానంగా మారాయి. నూతనంగా ఏర్పడుతున్న కాలనీల్లో అసలు డ్రెయినేజీ నిర్మాణం లేక రోడ్లపై మురుగు ప్రవహిస్తోంది. దీంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

పారిశుధ్యం అధ్వానం..

పారిశుధ్యం నిర్వహణపై పర్యవేక్షణ కొరవడడంతో కిందిస్థాయి సిబ్బంది, కార్మికులు అంతంతమాత్రన పనిచేస్తు మమా అనిపిస్తున్నారు. దీంతో పట్టణంలో దోమల బెడద విపరీతంగా ఉంది. చెత్త సేకరించే వాహనాలు మరమ్మతులకు గురయ్యాయి. వాటికి మరమ్మతులు చేయించక వృథాగా పడి ఉన్నాయి. ఆర్మూర్ జనాభా ప్రకారం మున్సిపల్‌లో పారిశుద్ధ్య కార్మికుల సంఖ్య తక్కువగాఉంది.

నిరుపయోగంగా డంపింగ్‌యార్డు..

మున్సిపల్ పరిధిలో ప్రతిరోజు 30 టన్నుల చెత్త బయటకు ఉత్పత్తి అవుతోంది. చెత్తను తడి, పొడిగా వేర్వురు డంపింగ్‌యార్డుకు తరలించి సేంద్రియ ఎరువులు తయారు చేయాల్సి ఉంది. ఆ దిశగా అధికారులు పట్టించుకోవడం లేదు. దీంతో లక్షల రూపాయలతో నిర్మించిన డంపింగ్‌యార్డ్ షెడ్లు నిరుపయోగంగా మారింది.



ఆర్మూర్‌లోని డంపింగ్ యార్డు



దయానంద్‌నగర్ కాలనీలోని మురుగు కాలువ

సీఎం దృష్టికి తీసుకెళ్తాం



నిధుల లేమితో మిగిలిపోయిన పనులపై సీఎం రేవంత్‌రెడ్డిని కలిసి విన్నవిస్తాం. నిధులు తీసుకొచ్చి పట్టణంలో అభివృద్ధిని పరిగెత్తిస్తాం. అత్యవసరమైన సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణ పనులను కౌన్సిలర్‌లతో కలిసి పూర్తి చేయిస్తాం. ఎన్నికల సమయంలో నిలిచిపోయిన బీటీ రోడ్లను జిల్లా ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు దృష్టికి తీసుకెళ్లి పనులు పూర్తి చేయిస్తాం.

– లావణ్య, మున్సిపల్ చైర్‌పర్సన్, ఆర్మూర్

అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు



ఉప్లూర్‌లో డోలోత్సవం నిర్వహిస్తున్న భక్తులు



ఆర్మూర్ అయ్యప్ప స్వామి ఆలయంలో..

కమ్మర్‌పల్లి: అయ్యప్ప స్వామి జన్మదినం సందర్భంగా జిల్లాలోని పలు గ్రామాల్లో ఉన్న ఆలయాల్లో భక్తులు సోమవారం ప్రత్యేక పూజలు చేశారు. కమ్మర్‌పల్లి మండలం ఉప్లూర్‌లోని ఋషికొండ అయ్యా ప్ప క్షేత్రంలో స్వామి వారికి అభిషేకం, డోలోత్సవం కార్యక్రమాలను భక్తులు వైభవోపేతంగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై భక్తి శ్రద్ధలతో స్వామి వారి ఉత్సవాలను తిలకించారు. ప్రత్యేక పూజలు చేశారు. బద్దం తిరుపతి రెడ్డి, బద్దం మోహన్‌రెడ్డి, మల్లికార్జున్ పాల్గొన్నారు.

ఆర్మూర్‌లో..

పెర్కిట్: ఆర్మూర్ పట్టణంలోని అయ్యప్ప స్వామి ఆలయంలో అఖిల భారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. గురుస్వామి నగేశ్ శర్మ స్వామి సమక్షంలో గణపతి, సుబ్రహ్మణ్య స్వామి, అయ్యప్ప స్వామి విగ్రహాలకు పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమంలో జిల్లా అఖిల భారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి అధ్యక్షుడు నవీన్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి పెంట జలంధర్, జనార్దన్ గౌడ్, పుట్టి మురళి, మీసాల రాజేశ్వర్, చేపూర్ ధనుంజయ్, సత్యనారాయణ, పోల సుధాకర్, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

నవీపేటలో..



నవీపేటలో పూజలు చేస్తున్న భక్తులు

నవీపేట: మండల శివారులోని అయ్యప్ప స్వామి ఆలయంలో స్వామి వారి జన్మదిన వేడుకలను భక్తులు ఘనంగా నిర్వహించారు. స్వామి వారికి ప్రత్యేక పూజలు చేసి నామకరణం చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు రామాగౌడ్, బుద్ధ సంజీవ్‌రెడ్డి, లక్ష్మీకాంత్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, నాగేష్, బిట్టు తదితరులు పాల్గొన్నారు.

బాల్కొండలో..



బాల్కొండలో మెట్ల పూజ నిర్వహిస్తున్న భక్తులు

బాల్కొండ: మండల కేంద్రంలోని అయ్యప్ప స్వామి ఆలయంలో స్వామి వారి జన్మదిన వేడుకలను భక్తులు ఘనంగా నిర్వహించారు. ఆలయంలో ప్రత్యేక అభిషేకాలు, 18 మెట్లపూజ కార్యక్రమాన్ని చేపట్టారు. భక్తులకు అన్నదానం చేశారు.